# అభివృద్ధికి చిరునామా తెలంగాణ

- అభివృద్ధికి అకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరికలు
- రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ సీనియర్ నేత ప్రేమ్ కిషోర్, నాయకులు



నాగారంలో మంత్రి చామకూర మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న దమ్మాయిగూడ బీజేపీ నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 11: దేశంలోనే అభివృద్ధికి ప్రత్యేక చిరునామాగా తెలంగాణ నిలుస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. నాగారంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు రంగుల శంకర్ ఆధ్వర్యంలో దమ్మాయిగూడకు చెందిన బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు కుడికాల ప్రేమ్ కిషోర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు రామకృష్ణ, సంఘం నాయకులు సుదర్శన్, పద్మనాభం, రాము, ప్రసాద్, రాజు, కృష్ణ, శ్రీనివాస్, శేఖర్‌తో పాటు పలువులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేశారు. వారికి మల్లారెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల, మధ్య తరగతి ప్రజలకు అందించారని, తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని, అందుకు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కుల సంఘాల నాయకులు, తదితరులు అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, పార్టీ అధ్యక్షులు శ్రీధర్, వైస్ చైర్మన్ మల్లేష్, నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశాం.. ఆదరించండి!

**సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరికలు**

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో బీర్ఎస్‌లోకి చేరుతున్న యువకులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు తదితరులు

కుత్బుల్లాపూర్, నవంబర్ 11: అన్నీ రంగాల్లో అభివృద్ధి చేశాం. ఎన్నికల్లో గెలిపించేందుకు ఆదరించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆయా పార్టీల నుంచి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో శనివారం చేరారు. వారికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మాజీ కౌన్సిలర్ కిషన్ రావు సమక్షంలో సూరారం కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలు 50 మంది, దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ, డి.పోచంపల్లి చెందిన గుర్రాల శ్రీకాంత్‌రెడ్డి అనుచరులు 500 మంది యువకులు ఎమ్మెలే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుల సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో పాటు యువకులు పాల్గొన్నారు.

*ఈ నెల 30న చేతికి ఇంకు*

# డిసెంబర్ 3న అంతా పింకు పింకు

**మంత్రి చామకూర మల్లారెడ్డి**

**రాంపల్లిలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు**



రాంపల్లిలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీల నేతలు,పాల్గొన్న చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 11: ఈ నెల 30న చెతికి ఇంకు పెట్టుకొని డిసెంబర్ 3న రాష్ట్రం మొత్తం పింకు పింకు చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. రాంపల్లిలో శనివారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి నెల్లుట్ల రాకేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ, వివిధ కాలనీల చెందిన 100 మంది నాయకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్, పార్టీ అధ్యక్షులు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు నగేష్ గౌడ్, కళావతి, కో-అప్షన్ సభ్యులు అశోక్ గౌడ్, నాయకులు అంజయ్య గౌడ్, రాములు, అంజయ్య ముదిరాజ్, పెంటయ్య గౌడ్, మల్లేష్, సాయినాథ్ గౌడ్, రమేష్ గుప్తా, పరమేష్, నర్సింహారెడ్డి, శ్రీశైలం గౌడ్, ఎలమయ్య, నర్సింహా, సురేందర్ గౌడ్, మల్లారెడ్డి, శంకర్ రెడ్డి, చంద్రస్వామి, రాజశేఖర్ గుప్తా, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లష్కర్ బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

- కాంగ్రెస్ పార్టీ మైనారిటీ, కార్మిక విభాగాల నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిక
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్




మహ్మద్‌గూడ అక్బర్ హోటల్ వద్ద డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సమక్షంలో పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

సికింద్రాబాద్, నవంబర్ 11: బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం పట్ల మొగ్గు చూపుతూ వివిధ పార్టీల నుంచి పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు తమ పార్టీలో చేరేందుకు ఉత్సుకత చూపుతున్నారని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తిగుళ్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ సీనియర్ నాయకులు, వివిధ ఆటో యూనియన్ల నేతలు డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సమక్షంలో శుక్రవారం రాత్రి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికీ అయన కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు అఫ్జల్, షబ్బీర్, చంద్రశేఖర్, జహంగీర్, కలీం తదితరుల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మునావర్ వారాసిగుడా అక్బర్ హోటల్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్‌లో చేరారు. మైనారిటీలకు తగిన ప్రోత్సాహం, అండదండలు అందిస్తామని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే విధంగా బీఆర్ఎస్ సీనియర్ నేత శీలం సాయి అధ్వర్యంలో వారసిగూడ ఆటో యునియన్ నేతలు కరీం, అహ్మద్ షరీఫ్, సయ్యద్ అసద్, మొయిన్ తదితరులు పద్మారావు గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. నార్త్ లాలాగూడలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు గీతా దయాకర్ ఆధ్వర్యంలో శాంతి నగర్ ఆటో యునియన్ నాయకులు అబిద్, మొయిన్ భాయి, సమీర్, కలీంలు పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ, సికింద్రాబాద్‌లో తమ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని తెలిపారు. వివిధ పార్టీల నుంచి సైతం బీఆర్ఎస్‌లోకి చేరేందుకు నేతలు మొగ్గు చూపడం ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ, నిరంతరం ప్రజల్లో నిలుస్తూ వారి సాధక బాధకాలు పట్టించుకునే పద్మారావు గౌడ్ నాయకత్వాన్ని బలపరుస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ గూటికి.. మైనార్టీ నేతల చేరిక

- గండిపేటలో 300 మంది కాంగ్రెస్ మైనార్టీ నాయకుల చేరిక
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్
- అఖండమైన మెజార్టీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నేతలు



సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్




మైనార్టీ నాయకులకు గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్

మణికొండ, నవంబర్ 11: రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీ గండిపేట్‌లో కాంగ్రెస్ మైనార్టీ విభాగానికి చెందిన సుమారు 300 మంది మైనార్టీ నాయకులు స్థానిక కౌన్సిలర్లు గోపాల సునీత, విజిత ప్రశాంత్ యాదవ్‌ల నేతృత్వంలో శనివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ గులాబీ కండువాలు కప్పి వారిని బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో మరోసారి ఎమ్మెల్యేగా గెలుస్తానని ప్రకాశ్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన అభ్యర్థులు కేవలం డమ్మీలుగానే మిగులుతారని, వారికి ప్రజల్లో ఆదరణ లేదన్నారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ సర్కార్ అఖండమైన మెజార్టీతో అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి.చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆర్.నర్సింహ, సింగిల్ విండో చైర్మన్ తోలుకట్టే కృష్ణ, వైస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ప్రశాంత్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు గోపాల గణేష్ కుమార్, పొన్న రమేష్, మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

# సుపరిపాలన బీఆర్ఎస్‌తోనే సాధ్యం

*ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు*



ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 11: రాష్ట్రంలో సుపరిపాలన బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో అంజయ్యనగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కవితతో పాటు 400 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం పదేండ్ల కాలంలో రాష్ట్రాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసిందన్నారు. పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూ ఆదర్శవంతమైన పాలన సాగిస్తుందన్నారు. కాంగ్రెస్, బీజేపీలపై ప్రజలకు విశ్వాసం లేదని, చెప్పింది చేసి చూపించే సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన నాయకులు బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నేతలున్నారు.